WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

22-12-2024



## పందెం పుంజులు రెఢీ

- మేలుజాతి పుంజులకు ప్రత్యేక శిక్షణతో వేట
- వాట్సప్ గ్రూపుల వేదికగా కోళ్ల వ్యాపారం
- నూతన దిశలో పందెం పుంజుల మార్కెట్
- విదేశీ పుంజులకు విస్తృత ఆదరణ

సంక్రాంతి సంబరాలు సమీపిస్తున్న నేపథ్యంలో పల్లె ప్రాంతాల్లో కోడిపందాలకు సిద్ధం కావడానికి పందెపు రాయుళ్లు మేలు జాతి పుంజుల వేట మొదలుపెట్టారు. కోడిపుంజులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. ఈ క్రీడ కోసం మేలు జాతి పుంజులను తెచ్చుకోవడం, వాటికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం వంటి పనులు జోరుగా సాగుతున్నాయి.



03



## రాష్ట్ర నామినేటెడ్ పదవి కోరిన వక్కలగడ్డ

ఖమ్మం సిటి, డిసెంబరు 21, మహా: రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డిని ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులు వక్కలగడ్డ సోమా చంద్రశేఖర్ శనివారం అసెంబ్లీ ప్రాంగణంలోని ముఖ్యమంత్రి ఛాంబర్‌లో కలిసి నామినేటెడ్ పదవి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాదిగ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో తమకు ప్రాధాన్యత కల్పించాలనే అభ్యర్థనను ముఖ్యమంత్రికి వినిపించారు.

05



## ముగిసిన సిపిఐ(ఎం) జిల్లా మహాసభలు

- 15 తీర్మానాలు ఆమోదం..525 మంది ప్రతినిధులు హాజరు
- 23న రైతు రుణమాఫీ పై ఖమ్మం కలెక్టరేట్ ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా
- నేడు మండల కేంద్రాల్లో, ఖమ్మంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన
- 6 గ్యారంటీలు, జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ఆందోళనలు
- విలేకరుల సమావేశంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం, డిసెంబరు 21, మహా:** ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో రెండు రోజులు పాటు నిర్వహించిన సిపిఎం జిల్లా మహాసభలు విజయవంతంగా ముగిశాయని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు.



కేసీఆర్

# భయపడ్డాడు

## అసెంబ్లీకీ రాకుండా ఫామ్‌హౌస్‌లో దాక్కున్నాడు

- నిజం బయటపడుతుందని కొత్త చట్టాలను అడ్డుకుంటున్నారు
- కేటీఆర్ అరెస్టు అయితే రాష్ట్రం అగ్నిగుండం ఎందుకు అవుతుంది
- కాంగ్రెస్ శ్రేణులు చూస్తూ ఊరుకోరు మళ్లీ బుద్ధి చెబుతారు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఘాటు వ్యాఖ్యలు

02

కెసిఆర్ అసెంబ్లీ సమావేశాలకు వచ్చి సలహాలు సూచనలు ఇస్తాడని అనుకున్నాం.. ఆయన భయపడి ఫామ్ హౌస్ లోనే దాక్కున్నాడు... ఇక కేటీఆర్ తాను చేసిన అక్రమాలన్నీ ఒక్కొక్కటిగా బయటకు వస్తాయనే భయంతో కొత్త చట్టాలను అడ్డుకుంటున్నారు.. ఇక వీరి తొత్తులు అసెంబ్లీలో పుస్తకాలు విసిరేశారని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే రాష్ట్రం అగ్నిగుండంగా ఎందుకు మారుతుందో అర్థం కావడం లేదని ప్రశ్నించారు. అదే జరిగితే కాంగ్రెస్ శ్రేణులు చూస్తూ ఊరుకోరని గతంలో బుద్ధి చెప్పిన మాదిరిగానే మరో మారు గట్టిగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

ఖమ్మం, మహా

FOLLOW: @ANNTELUGU
22-12-2024
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## కేసీఆర్ భయపడ్డాడు

**ఖమ్మం, డిసెంబర్ 21:** కెసిఆర్ అసెంబ్లీ సమావేశాలకు వచ్చి సలహాలు సూచనలు ఇస్తాడని అనుకున్నాం.. ఆయన భయపడి ఫామ్ హౌస్ లోనే దాక్కున్నాడు... ఇక కేటీఆర్ తాను చేసిన అక్రమాలన్నీ ఒక్కొక్కటిగా బయటకు వస్తాయనే భయంతో కొత్త చట్టాలను అడ్డుకుంటున్నారు.. ఇక వీరి తొత్తులు అసెంబ్లీలో పుస్తకాలు విసిరేశారని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే రాష్ట్రం అగ్నిగుండంగా ఎందుకు మారుతుందో అర్థం కావడం లేదని ప్రశ్నించారు. అదే జరిగితే కాంగ్రెస్ శ్రేణులు చూస్తూ ఊరుకోరని గతంలో బుద్ధి చెప్పిన మాదిరిగానే మరో మారు గట్టిగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. శనివారం నాడు సత్తుపల్లి నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు టిఆర్ఎస్ శ్రేణుల తీరుపై మండిపడ్డారు.



తెలంగాణా భూభారతి చట్టం ద్వారా రైతులకు భరోసా ఇచ్చే విధంగా ఏర్పాటు చేశామన్నారు. భూభారతి పూర్తిగా అమలు లోకి రావడానికి ఇంకా రెండు నెలలు పడుతుందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సాదా బైనామల 9 లక్షల 24 వేల అప్లికేషన్లు సేకరించి చట్టంలో ఎక్కడ పొందు పర్చలేదన్నారు. లాండ్ ట్రిబ్యునల్‌లో సమస్య పరిష్కారం చేసే విధంగా కొత్త రెవెన్యూ చట్టం ఉంటుందన్నారు. అదేవిధంగా ప్రతి పేదవాడికి తినేందుకు సరిపడా భోజనం, కట్టు కునేందుకు బట్టలు, ఉండటానికి ఒక చిన్న ఇల్లు ఉండాలని కోరిక ఉంటుందని అన్నారు. పేదలకు సొంత ఇల్లు కల్పించాలని గతంలో వైయస్సార్ హయంలో రికార్డు స్థాయిలో ఇండ్ల నిర్మాణం జరిగిందని, నేడు మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా ఇండ్లు నిర్మిస్తున్నామని అన్నారు.

### ఐదు లక్షల సహాయం

ఇందిరమ్మ ఇండ్ల క్రింద సొంత స్థలం ఉన్న వారికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం 4 విడతలలో అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికి దశ తర్వాత లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు, ఇళ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయలు మొత్తం ఐదు లక్షల సహాయం పేదలకు ఇంటి కోసం అందుతుందని అన్నారు. వివిధ కారణాలు చూపి ప్రజలకు ఇండ్లు ఎగ్గొట్టే ఉద్దేశం ప్రజా ప్రభుత్వానికి లేదని, రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లు నిర్మించాలని ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. పేదలకు రాజకీయ పార్టీలు, కుల, మతాల కతీతంగా అర్హులకు ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ప్రజా పాలనలో ప్రతి గ్రామం నుంచి సేకరించిన దరఖాస్తులలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 80 లక్షల మంది ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారని, వీటిలో అర్హులైన దరఖాస్తులను ఎంపిక చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సర్వే చేపట్టామని, ఇప్పటి వరకు 21 లక్షల 17 వేల 734 మంది సర్వే పూర్తయిందని అన్నారు. డిసెంబర్ నెలాఖరులోపు సర్వే పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు.

### తెలంగాణ భూభారతి

రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గ్రీన్ ఛానల్‌లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ కు ఎక్కువ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి ప్రకటించారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు ఇండ్ల నిర్మాణాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేశారని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గానికి గతంలో మంజూరై లబ్ధిదారులకు అందించని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలని, వీటి నిర్మాణం పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని అన్నారు. పేద ప్రజలకు అభద్రతా భావం తొలగించి, వారిలో విశ్వాసం కల్పించేందుకు తెలంగాణ భూ భారతి చట్టం 2024 ప్రవేశపెట్టామని అన్నారు. గతంలో పెండింగ్ ఉన్న 9 లక్షల సాదా బైనామా దరఖాస్తులకు ఇందిరమ్మ ప్రభుత్వం పరిష్కరిస్తుందని అన్నారు.



**3 వేల 500 ఇండ్లు మంజూరు**

ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద మొదటి విడతగా ప్రభుత్వం నాలుగున్నర లక్షల ఇండ్లను మంజూరు చేస్తుందని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం నమూనాల కోసం ప్రతి మండల కేంద్రంలో మోడల్ హౌస్ ఒకటి నిర్మిస్తామని, సుమారు 600 ఇందిరమ్మ ఇండ్లు మోడల్ హౌస్ లు నిర్మించడం జరుగుతుందని, నేడు కల్లూరు మండల ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో నమూనా ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశామని అన్నారు.

## ముగిసిన సిపిఐ(ఎం) జిల్లా మహాసభలు




**ఖమ్మం, డిసెంబరు 21, మహా:** ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో రెండు రోజులు పాటు నిర్వహించిన సిపిఎం జిల్లా మహాసభలు విజయవంతంగా ముగిశాయని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఖమ్మం సుందరయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాసభలకు మొత్తం 525 మంది ప్రతినిధులు లో 58 మంది మహిళా ప్రతినిధులు హాజరయ్యారని, రెండు రోజులు పాటు మూడు సంవత్సరాల నివేదికను ప్రవేశపెట్టామని అన్నారు. 21 రంగాల నుండి 28 మంది చర్చల్లో పాల్గొన్నారని, 21 మండలాలు, 7 పట్టణాలు, 5 డివిజన్ కమిటీ నుంచి 11 మంది చర్చల్లో పాల్గొన్నారని , 15 తీర్మానాలను మహసభ ఆమోదించడం జరిగిందని అన్నారు. రాబోయే కాలంలో ఈ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయాలని, మహాసభ తీర్మానించిందని, 42 మందితో నూతన కమిటీని మహాసభ ఎన్నుకోవడం జరిగిందని ,ఇందులో 11 మంది జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గా ఎన్నుకున్నారని తెలిపారు. ఈ మహాసభల్లో ఖమ్మం జిల్లా అభివృద్ధికి ఖమ్మం జిల్లా విడిపోయిన తర్వాత వ్యవసాయ రంగానికి ప్రధానంగా కావలసిన సాగునీటి రంగం సమస్యలపై ప్రధానంగా ఉందని, సమస్యల పరిష్కారం కోసం దాదాపు 20 సంవత్సరాల క్రితమే ఖమ్మం జిల్లాకి గోదావరి జలాలు వస్తే తప్ప జిల్లాకు పంటలు పండవని, జిల్లా అభివృద్ధి కాదని ఆనాడే సిపిఎం గుర్తించి తమ్మినేని వీరభద్రం నాయకత్వంలో మహా ప్రస్థాన పాదయాత్ర వంద రోజులు 2660 కిలోమీటర్లు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాదయాత్ర పూర్తి చేశారని అన్నారు. తర్వాత నిధులు విడుదల కోసం జిల్లా పార్టీ ఆధ్వర్యంలో 24 గంటలపాటు పదివేల మంది రైతాంగంతో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించామన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చేవరకు ఆందోళన నిర్వహించడంతో ప్రభుత్వం స్పందించి ఆమోదం తెలిపిందని అన్నారు. 2005 డిసెంబర్ 31న అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వచ్చి దుమ్ముగూడెం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని తెలిపారు. వాటికి నిధులు కేటాయించలేదని, నిధుల కోసం మళ్లీ సిపిఎం, టిడిపి, న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో ఖమ్మం నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర ప్రారంభించిందని నకిరేకల్ వెళ్లేసరికి బడ్జెట్లో నిధులు కేటాయించారని, దాంతో పాదయాత్ర నిర్మించామని తెలిపారు. ఆ తర్వాత కూడా నిధులు ఖర్చు పెట్టకపోవడం మరోసారి సిపిఎం దానిపై 1500 మంది రైతులతో సుమారు 350 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించామని అన్నారు. దీంతో నిధులు కేటాయించాలని, ఈలోగా ప్రభుత్వం మారి టిఆర్ఎస్ అధికారులకు వచ్చిందని పేర్కొన్నారు. అప్పుడు తుమ్మల నాగేశ్వరావు టిఆర్ఎస్ లో చేరిన తుమ్మల నాగేశ్వరరావు మంత్రి అయ్యారని, 2016లో రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని చెప్పారని ,కానీ పూర్తి చేయలేదని, 2016లో దుమ్ముగూడెం ప్రాజెక్టును సీతారాం ప్రాజెక్టుగా పేరు మార్చి శంకుస్థాపన చేశారని అన్నారు. దానికి అప్పటి నుండి నిధులు కేటాయించడం లేదని బిఆర్ఎస్ పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని, ఈ ఏడాది ఆగస్టు 15 వైరాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్టుని ప్రారంభించారని, కానీ భూసేకరణ పూర్తి కాలేదని, కాలువలు తీయడం పూర్తి కాలేదు కానీ సీఎం శంకుస్థాపన చేశారని అన్నారు. జూలూరుపాడు నుంచి ఏన్కూరు మధ్యలో సాగర్ కెనాలకు లింక్ చేశారని కానీ కాల్వ పూర్తి కాలేదని, జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు కోసం గత 20 సంవత్సరాలుగా సిపిఎం పార్టీ పోరాడిందని అన్నారు. ఆనాడు తెలుగుదేశం పార్టీ దుమ్ముగూడెం సాధ్యం కాదని చెప్పారని, కానీ సిపిఎం పోరాడి దుమ్ముగూడెం ప్రాజెక్టును సాధించిందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, కళ్యాణ వెంకటేశ్వరరావు, వై విక్రమ్, మాదినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
22-12-2024
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# పందెం పుంజులు రెడీ



## మేలుజాతి పుంజుల వేట..

పందెపు కోళ్లు సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పెంచబడుతున్నా, లక్షల్లో పందెం కాచేవారు ఏలూరు, ఒంగోలు, తాడేపల్లిగూడెం, భీమవరం, బొబ్బిలి వంటి ప్రాంతాలకు వెళ్లి మేలు జాతి పుంజులను తెచ్చుకుంటున్నారు. ఈ పుంజులకు ప్రత్యేక శిక్షణ, పోషణ అందించి వాటి విలువ పెంచుతున్నారు. ఈ పుంజులు మార్కెట్‌లో రూ. పది వేల నుంచి లక్షల్లో ధర పలుకుతున్నాయి.

## వాట్సప్ గ్రూపుల వేదికగా వ్యాపారం..

ఆధునిక సాంకేతికతతో పందెపు కోళ్ల వ్యాపారం కొత్త దిశలో సాగుతోంది. వాట్సప్ గ్రూపులు ఈ వ్యాపారానికి ప్రధాన వేదికలుగా మారాయి. ఈ గ్రూపుల్లో పందెపు పుంజుల ఫోటోలు, వీడియోలు పంచుతూ, వాటి లక్షణాలను వివరంగా ప్రదర్శిస్తున్నారు. కొనుగోలుదారులు గ్రూప్ అడ్మిన్ ద్వారా ఈ పుంజుల ధరలు తెలుసుకుని, ఆన్లైన్ ద్వారా లావాదేవీలు నిర్వహిస్తున్నారు.

- మేలుజాతి పుంజులకు ప్రత్యేక శిక్షణతో వేట
- వాట్సప్ గ్రూపుల వేదికగా కోళ్ల వ్యాపారం
- నూతన దిశలో పందెం పుంజుల మార్కెట్
- విదేశీ పుంజులకు విస్తృత ఆదరణ

సంక్రాంతి సంబరాలు సమీపిస్తున్న నేపథ్యంలో పల్లె ప్రాంతాల్లో కోడిపందాలకు సిద్ధం కావడానికి పందెపు రాయుళ్లు మేలు జాతి పుంజుల వేట మొదలుపెట్టారు. కోడిపుంజులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. ఈ క్రీడ కోసం మేలు జాతి పుంజులను తెచ్చుకోవడం, వాటికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం వంటి పనులు జోరుగా సాగుతున్నాయి.

అశ్వారావుపేట, మహా



## కోడిపందేల చట్ట వ్యతిరేకతపై ప్రత్యేక నిఘా..

కోడిపందేలు చట్టపరంగా నిషేధితమైనా, పల్లెటూర్లలో ఈ సంప్రదాయ క్రీడకు క్రేజ్ తగ్గడం లేదు. పోలీసులు, పశుసంవర్ధక శాఖ ఈ రంగం పై నిఘా పెట్టి చర్యలు చేపడుతున్నారు. కోడిపందేల నిర్వహణకు అనుమతి లేదని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## విదేశీ పుంజులకు విస్తృత ఆదరణ..

సంక్రాంతి పందేల ప్రత్యేకతను మరింత పెంచే ఉద్దేశంతో కొందరు విదేశీ జాతుల పుంజులను కూడా పోటీలోకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ పుంజులకు ప్రత్యేక శిక్షణతో పాటు అధిక పోషకాహారం అందించి మరింత శక్తిమంతంగా తయారుచేస్తున్నారు. వీటి ధరలు సాధారణ పుంజుల కంటే చాలా ఎక్కువగా ఉండడంతో, విస్తృత ఆదరణ పొందుతున్నాయి.

# ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు

కొత్తగూడెం, డిసెంబర్ 2, మహా: ఐడిఓసి కార్యాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొని తొలుత సెమీ క్రిస్టమస్ కేక్ ను కలెక్టర్ కట్ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ సెమీ క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందకరంగా ఉందన్నారు. క్రిస్టమస్ పండుగ శాంతి, సంతోషానికి, త్యాగానికి, ప్రేమ, కరుణకు తార్కాణంగా జరుపుకుంటామన్నారు. క్రీస్తు జీవనగమనం అందరికీ ఆచరణీయమని అన్నారు. క్రిస్మస్ పండుగ రోజును సంతోషంగా, ఆహ్లాదకర వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆకాక్షించారు. క్రీస్తు బోధనలు మంచి మార్గంలో నడిపిస్తాయన్నారు. అందరూ ఐకమత్యంతో మెలుగుతూ ఎదుటివారిని క్షమించే గుణాన్ని అలవరచుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, ఏవో రమాదేవి, కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# ముక్కోటి ఉత్సవాల పనులను సకాలంలో పూర్తి చేయాలి

భద్రాచలం,డిసెంబర్ 21: (మహా): సీతా రామచంద్ర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించే తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం నకు సంబంధించిన ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించిన ప్రకారము అధికారులకు అప్పగించిన విధులను సకాలంలో పూర్తి చేయాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు అన్నారు. శనివారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు నిర్వహణపై డివిజన్ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం నిర్దేశించిన పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా జనవరి 6 నాటికి పూర్తి చేయాలని అన్నారు. ముక్కోటి మహోత్సవ పర్యవేక్షణ, బందోబస్తు ఏర్పాట్లు ఆర్డీవో పోలీస్ శాఖ సమన్వయంతో చేయడం జరుగుతుందని, లాడ్జి, హోటల్ యజమానులతో సమావేశం నిర్వహించి ధరలు నిర్ణయించామని అన్నారు. ఆలయ పరిసరాల్లో సీసీటీవీలు ఏర్పాటుకు సంబంధించిన పనులు ప్రారంభించాలని, భద్రాచలం, దుమ్ముగూడెం లోని దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఏఎస్పి రవీందర్ రెడ్డి, దేవస్థానం ఈవో రమాదేవి, వివిధ శాఖల డివిజన్ అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



# రక్షణతో కూడిన ఉత్పత్తికి పాటుపడాలి..

మణుగూరు, డిసెంబర్ 21, మహా: రక్షణతో కూడిన ఉత్పత్తికి ప్రతి ఒక్కరు పాటుపడాలని మణుగూరు ఏరియా పీకే ఓసి సెక్షన్ -2 గని మేనేజర్ కె సురేష్ కుమార్ అన్నారు. ప్రమాద వశాత్తు గురువారం నాడు ఓసి-2 లో జరిగిన డంపర్ పల్టీ ప్రమాదంలో మృతి చెందిన మూల్ చంద్ సంతాప సభ శనివారం ఓసి-2 నూతన కార్యాలయ ప్రాంగణంలో సెకండ్ షిఫ్ట్ రిలే సి నిర్వహించారు. ఇలాంటి ప్రమాదాలు పునరావతం కాకుండా ప్రతి ఒక్కరు రక్షణతో కూడిన ఉత్పత్తికి పాటుపడాలని కోరారు. యంత్రో రక్షతి రక్షితః యంత్రాన్ని మనం రక్షించుకుంటే యంత్రం మనల్ని రక్షిస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. మూల్ చంద్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. సింగరేణి సంస్థ అన్ని విధాలుగా ఆయన కుటుంబాన్ని ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం సామూహిక రక్షణ ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, సూపర్వైజర్లు, గుర్తింపు సంఘం నాయకులు, సంఘం నాయకులు, ఆపరేటర్లు, కార్మికులు పాల్గొన్నారు.



# సింగరేణికి ఎనర్షియా అవార్డు ప్రదానం

భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 21, మహా: సింగరేణి సంస్థకు జాతీయస్థాయి లో అత్యుత్తమ పర్యావరణహిత మైనింగ్, సోలార్ ఉత్పాదక సంస్థగా ప్రతిష్టాత్మక ఎనర్షియా అవార్డును శుక్రవారం రాత్రి విశాఖపట్నంలో బహూకరించారు. ఎనర్షియా 17వ పర్యావరణ మైనింగ్, సాంప్రదాయేతర ఇంధన వనరుల జాతీయస్థాయిలో ఇండియాస్ బెస్ట్ అండ్ మోస్ట్ సస్టైనబుల్ కోల్ మైనింగ్ అండ్ ఆపరేషన్ విత్ రెన్యువబుల్ ఎనర్జీ అనే అవార్డును కేంద్ర ఎలక్ట్రిసిటీ అథారిటీ ఛైర్మన్ ఘన్ శ్యామ్ ప్రసాద్ నుండి సింగరేణి సంస్థ సీఎండీ తరపున డైరెక్టర్ ఇ అండ్ ఎం. డి సత్యనారాయణ రావు, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్ డి.ఎం సుభాని స్వీకరించారు. శనివారం ఉదయం హైదరాబాద్



సింగరేణి భవన్ లో జీఎం (కో ఆర్డినేషన్) ఎస్ డి ఎం సుభాని ఈ అవార్డును సంస్థ ఛైర్మన్, ఎండి ఎన్ ఎన్ బలరామ్ కు అందజేశారు.

FOLLOW: @ANNTELUGU
22-12-2024
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# అంతరాష్ట్ర వాహన దొంగ అరెస్ట్



**అశ్వారావుపేట, డిసెంబర్ 21, మహా:** రైతుల ద్విచక్ర వాహనాలే ఇతని టార్గెట్. వాహనాలను దొంగిలించి, వాటిని తక్కువ ధరకు ఇతర రైతులకు విక్రయిస్తూ అశ్వారావుపేట పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర వాహన దొంగ మారం మునియ్య పోలీసులకు చిక్కాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, శనివారం జంగారెడ్డిగూడెం రోడ్డులోని సాయిబాబా గుడి సమీపంలో ఎస్సై యయాతి రాజు తన సిబ్బందితో సాధారణ వాహన తనిఖీ నిర్వహిస్తుండగా, ఓ వ్యక్తి అనుమానాస్పదంగా పారిపోవడానికి ప్రయత్నించాడు. అప్రమత్తమైన పోలీసులు వెంటనే అతన్ని చేజ్ చేసి పట్టుకున్నారు. తన విచారణలో మునియ్య అశ్వారావుపేట సహా అనేక ప్రాంతాల్లో వాహన దొంగతనాలకు పాల్పడినట్టు ఒప్పుకున్నాడు. నిందితుడు తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లి మండలం యాదవోలు గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. అతనిపై తెలంగాణలోనూ, ఆంధ్రప్రదేశ్‌లోనూ 69 కేసులు నమోదయ్యాయి. అశ్వారావుపేట సర్కిల్ పరిధిలో దొంగిలించిన 8 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అంతరాష్ట్ర వాహన దొంగను అరెస్ట్ చేసిన అశ్వారావుపేట పోలీసులను ఎస్పీ అభినందించారు.

# ఇందిరమ్మ సర్వే 25 నాటికి పూర్తి చేయాల్సిందే



**నేలకొండపల్లి, డిసెంబర్ 21 మహా:** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే ఈ నెల 25 లోపు పూర్తి చేయాల్సిందేనని ఖమ్మం ఆర్డీవో జీ.నరసింహారావు ఆదేశించారు. మండలం లోని మోటాపురం, రాజేశ్వరపురం, అమ్మగూడెం, కోనాయిగూడెం, కోరట్లగూడెం గ్రామాలలో శనివారం సర్వే ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ను విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతీ ఇంటి యాజమాని కి అందుబాటులో ఉండేలా ఉదయం 7 గంటలకే క్షేత్ర స్థాయి కి వెళ్లి సమాచారం సేకరించాలని సూచించారు.సర్వే లను ఎంపీడీఓ, తహశీల్దార్, యంఈవో లు ఎప్పటికప్పుడు పరవ్యేక్షణ చేయించాలని సూచించారు. చిన్న గ్రామాలలో సర్వే పూర్తైన సిబ్బంది ని మేజర్ పంచాయతీలకు కేటాయించి అదనపు లాగిన్ లు ఇచ్చి సర్వే ను శర వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె. మానిక్రావ్, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ అల్లం రవి, మండల పంచాయతీ అధికారి సి. హెచ్.శివ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలతో భవిష్యత్తు నాశనం




బోనకల్, డిసెంబరు 21,మహా:మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమ వుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని ఎస్సై కడగండ్ల మధుబాబు అన్నారు.మాదకద్రవ్యాల సేవకం -దుష్ఫలితాలపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ మధుబాబు మాట్లాడుతూ గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుం దన్నారు. మాదకద్రవ్యాల వినియోగంతో పిల్లల భవిష్యత్ అంధకారంగా మారు తుందని, వాటికి దూరంగా ఉండాలన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కు అలవాటుపడుతున్నారన్నారు.ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామని,టోల్‌ఫ్రీ నెంబర్ 1908 లేదా సమీపంలో పోలీస్ వారికి తెలియజేయాలని ఎస్సై సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లింగమనేని నళిని శ్రీ,ఎఫర్ట్ సంస్థ ప్రతినిధులు విజయ్ కుమార్,కొండలరావులు విద్యార్థులతో మాట్లాడారు. సమయపాలన,నిరంతర ప్రయత్నం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జే జొనతనబాబు, ఏంటి నార్కోటిక్ కమిటీ కౌన్సిలర్లు రామకృష్ణ,లక్ష్మీకాంతం,తిరుపతిరావు, ప్రియా కుమార్ రెడ్డి,కళాశాల సిబ్బంది,పోలీస్ సిబ్బంది,ఎఫెక్ట్ సంస్థ సభ్యులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# బస్సు సౌకర్యం కల్పించాలి

## మంత్రికి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే పాయం

**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 21, మహా:** శాసనసభ శీతాకాల సమావేశంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమం శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిసి ఏజెన్సీ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శనివారం వినతి పత్రం అందజేశారు. పూర్తి ఏజెన్సీ ప్రాంతం అయిన కొమరారం నుండి గుండాల వయా శెట్టిపల్లి వరకు 40 కిలో మీటర్లు ఉంటుందని, ఈ మార్గంలో 15 గిరిజన గ్రామాలు నేటికి బస్సు సౌకర్యం లేక కిరాయి వాహనాలలో అధిక చార్జీలు చెల్లిస్తూ గిరిజనులు ఇతర వర్గాల ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారని పాయం తెలియజేశారు. 15 గిరిజన గ్రామాలు కాకుండా గుండాల మండల కేంద్రం నుండి అనేక గిరిజన గ్రామాల ప్రజలు గుండాల మండలం శెట్టిపల్లి కొమరం మీదగా ప్రతిరోజు వందలాది మంది ప్రయాణం చేస్తున్నారన్నారు. అదేవిధంగా మణుగూరు మండల కేంద్రంలో ఉన్న సురక్ష బస్టాండ్ పాతబడడంతో మణుగూరు మండలం పారిశ్రామికంగా అనేక ఇండస్ట్రియల్ ఉండడంతో అనేక రాష్ట్రాల నుంచి అనేక జిల్లాల నుంచి ప్రజలు రాకపోకలు కొనసాగిస్తారని, ప్రజలను దృష్టిలో పెట్టుకుని అన్ని వసతులతో నూతన బస్టాండుకు నిధులు మంజూరు చేసి నూతన బస్టాండ్ ప్రారంభించాలని ఆయన మంత్రిని కోరారు.

# సెక్యూరిటీ డిపార్ట్మెంట్ సమస్యలపై వినతి పత్రం



**కొత్తగూడెం డిసెంబర్ 21 మహా:** కొత్తగూడెం ఏరియాలోని పనిచేస్తున్న సింగరేణి సెక్యూరిటీ డిపార్ట్మెంట్లోని వివిధ సమ స్యలపై ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యం లో కమిటీ సభ్యులతో కలిసి సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివా సరావుకు వినతి పత్రం అందజేశారు. రజాక్ మాట్లా డుతూ ఏరియాలలో సెక్యూరిటీ గార్లుగా పనిచేస్తున్న వారికి డస్టు సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని సెక్యూరిటీ గార్డు డ్యూటీ చేస్తున్న సమయంలో లారీల రాకపోకలు ఎక్కువగా ఉండడం వలన డస్ట్ లేవకుండా తరచూ వాటర్ స్ప్రే చేపించాలని కోరా రు. సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాసరావు స్పందించి త్వరలోనే అమలు అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

## ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఎస్పీ రోహిత్ రాజు





**అశ్వరావుపేట, డిసెంబర్ 21, మహా:** అన్నపురెడ్డిపల్లి లోని సాంఘిక, సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను, కళాశాలను శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా తరగతి గదులకు వెళ్లి అక్కడ ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని పరిశీలించి, విద్యార్థులను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్టల్లో ఉంటూ చదువుకునే విద్యార్థులు కష్టపడి చదువుకొని తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో మెలుగుతూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్దగా విని ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరేలని కోరారు. అనంతరం వంటశాలను స్టోర్ రూమ్, డైనింగ్ హాలును పరిశీలించి అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న కొత్త మెనూ అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజన కార్యక్రమంలో పాల్గొని వారితో కలిసి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి, అన్నపురెడ్డిపల్లి ఎస్సై చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి



**ఖమ్మం సిటి, డిసెంబరు 21, మహా:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగర కేంద్రంలోని అర్బన్ కేజీబీవీ పాఠశాల ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ గత 11 రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా ధర్నా నిర్వహిస్తున్నారని గత 11 రోజులుగా వీళ్ళు ఈ ధర్నాలు నిర్వహించడం వలన రాష్ట్రవ్యాప్తంగా కేజీబీవీ లలో చదువుకునే విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వారితో చర్చలు జరిపి వారు కోరుతున్న న్యాయమైన డిమాండ్లు వారిని రెగ్యులర్ చేయడం 18 ఏళ్లుగా తక్కువ జీతాలకు పని చేస్తున్నారు పెరిగిన ధరలకు అనుగుణంగా వారి జీతాలను కూడా పెంచాలని ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించే వరకు ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రత్యక్షంగా కేజీబీవీ పాఠశాలల విద్యార్థుల వద్దకు వెళ్లి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మనోజ్ త్రినాథ్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి పోరాటాలే సమస్యల పరిష్కార మార్గం




**ఖమ్మం సిటి, డిసెంబరు 21, మహా:** విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని పూర్వ పి.డి.ఎస్.యు నాయకులు రాయల రవికుమార్ పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన పి.డి.ఎస్.యు ఖమ్మం డివిజన్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థి సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎదుర్కొనేందుకు సమష్టిగా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యల పట్ల చూపుతున్న నిర్లక్ష్యం తీవ్ర విమర్శనీయమని పేర్కొన్నారు. పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు వినయ్, శ్రీకాంత్, పృధ్వి, సందీప్, చంద్రశేఖర్, శ్రీను, యశ్వంత్, ప్రసాద్, అశోక్, సాదిక్, వెంకటేష్ పాల్గొన్నారు.



# వాడేవారు లేరా!

## మునాళ్ళ ముచ్చటేనా బయో టాయిలెట్

- రాష్ట్ర వ్యాప్తంగా నిరుపయోగంగా మారిన 700 బస్సులు
- అధికారుల నిర్లక్ష్యంతో ప్రజాధనం వృథా

**ఖమ్మం, డిసెంబర్ 21, మహా.:** అధికారుల నిర్లక్ష్యం .. గత పాలకుల అక్రమాల పుణ్యమా అంటూ ప్రజాధనం అడుగడుగునా ఆవిరి అయిపోతుంది. ప్రజల అవసరాల పేరుతో గత టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రజాదరణ పొందక ప్రశ్నార్థకంగానే మిగిలిపోయాయి. ఫలితంగా కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా అయిపోయింది. కమిషన్ల కోసమే కక్కుర్తి పడినట్లుగా వీరు చేసిన వ్యవహారం క్షేత్రస్థాయిలో అనుకున్న ఫలితాలు ఇవ్వడం లేదు. ఇందుకు ఉదాహరణగా సంచార మహిళా బయో టాయిలెట్ కార్యక్రమం అని చెప్పవచ్చు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం నానా హంగామా చేసి రాష్ట్రవ్యాప్తంగా 700 సంచార మహిళా బయో టాయిలెట్ బుస్స్ లను ప్రారంభించారు. షీ మొబైల్ బయో టాయిలెట్ బస్సులో పసిపిల్లలకు డైపర్ మార్చే రూమ్, బేబీ ఫీడింగ్ రూమ్, సోలార్ లైటింగ్ సిస్టం, బయో టాయిలెట్ వంటివి ఏర్పాటు చేశారు. మహిళల కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలో ఈ సంచార బయో టాయిలెట్ బస్సులను ప్రారంభించారు. ఒక్కో బస్సులో నాలుగు టాయిలెట్లు వుంటాయి. ఇందులో ఒకటి ఇండియన్ మోడల్, మూడు వెస్టర్న్ మోడల్ వున్నాయి.వీటికోసం గత ప్రభుత్వం ఒక బస్ కి ఏడు లక్షల రూపాయల వరకు ఖర్చు చేసింది. రాష్ట్ర రవాణా సంస్థలు నిరుపయోగంగా మారనున్న బస్సులను రీ మోడలింగ్ చేసి ఈ కార్యక్రమానికి అప్పుడు శ్రీకారం చుట్టారు. ఇంతవరకు బాగానే ఉన్నా లక్షలు వెచ్చించి ఏర్పాటుచేసిన షీ మొబైల్ బయో టాయిలెట్ బస్సు ప్రస్తుతం నిరుపయోగంగా మారినాయి. అన్ని పట్టణాల్లో ఓ మూలన దర్శనమిస్తోన్నాయి ఈ బస్సులు.

### దెబ్బతింటున్న సోలార్

ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ బస్సు నిరుపయోగంగా మారినాయి. బస్సుపై ఉన్న సోలార్ సిస్టం, వాటర్ ట్యాంకులు ధ్వంసం అవుతున్నాయి. ఖమ్మం నగరంలో ప్రజల కోసం ఏర్పాటుచేసిన ఏడు బస్సులు ఖమ్మం కార్పొరేషన్ వెనకాల నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. వీటిని పట్టించుకునే వారు లేక, మహిళలకు ఉపయోగపడే సౌకర్యం మరుగు నపడిపోతుండడంపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాల్సిన అధికారులు ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఈ బస్సులను ఉపయోగంలోకి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## రాష్ట్ర నామినేటెడ్ పదవి కోరిన వక్కలగడ్డ



**ఖమ్మం సిటి, డిసెంబరు 21, మహా:** రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డిని ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులు వక్కలగడ్డ సోమా చంద్రశేఖర్ శనివారం అసెంబ్లీ ప్రాంగణంలోని ముఖ్యమంత్రి ఛాంబర్‌లో కలిసి నామినేటెడ్ పదవి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాదిగ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో తమకు ప్రాధాన్యత కల్పించాలనే అభ్యర్థనను ముఖ్యమంత్రికి వినిపించారు. వక్కలగడ్డ సోమా చంద్రశేఖర్ అభ్యర్థనపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. ఖమ్మం జిల్లాలో మాదిగ సామాజిక వర్గానికి న్యాయం చేయడం ప్రభుత్వ ప్రాధాన్యాల్లో ఒకటని, ఈ విషయాన్ని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం



**నేలకొండపల్లి, డిసెంబర్ 21 మహా:** అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మ ను శనివారం మండల కేంద్రంలో దగ్ధం చేశారు. కేవీపీఎస్ జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు మాట్లాడారు...భారత ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి పదవి కి వెంటనే రాజీనామా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నాయకులు బట్టపోతుల ప్రకాషం, కెవీపీఎస్ నాయకులు మల్లేశ్వరరావు, పెద్దపాక భాస్కర్, పోట్టపింజర స్టాలిన్, పి.బిక్షం, దాస్, మల్లిఖార్జున్, చిలకబత్తిని వీరబాబు. రాంబాబు, రవి, పుల్లయ్య పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశాలు దరఖాస్తు చేసుకోండి

**నేలకొండపల్లి, డిసెంబర్ 21 మహా:** 2025–26 విద్యా సంవత్సరం లోని గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని నేలకొండపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ యం. పద్మావతి సూచించారు. శనివారం తన చాంబర్ లోఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు.. నాణ్యమైన విద్య ను అందిస్తూ... వారిలో సహజ సిద్ధమైన నైపుణ్యాలను వెలికితీస్తూ.. సవాళ్ల ను ఎదుర్కునేందుకు సిద్ధం చేసేందుకు గురుకులాలు ఉన్నట్లు తెలిపారు. గురుకుల పాఠశాల లో 5 వ తరగతి లో ప్రవేశం కోరకు ఈ నెల 21 నుంచి ఫ్రిబవరి,1, 2025 వరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థి కి బదులు వేరే వారి ఫోటోలు పెట్టి దరఖాస్తు చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఫిబ్రవరి 23 న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# పశు సంపదతో ఆర్థికస్వాలంభన



**నేలకొండపల్లి, డిసెంబర్ 21 మహా:** రైతులు పశు సంపదతో ఆర్థిక స్వాలంభన సాధిం చాలని చెరువుమాధారం పశు వైద్యశాల వైద్యాధికారి సాహిత్య పేర్కొన్నారు. మండలం లోని గువ్వలగూడెం లో శనివారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిభిరం మరియు దూడల ప్రదర్శన విజయవంతమైంది. గోపాలమిత్రసూపర్వైజర్ జె.శంకరయ్య, గోపాలమిత్రలు నరసింహారావు, పాండురంగయ్య, తాజ్పాషా, వెంకటేశ్వర్లు, ప్రసాద్, రామారావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**నేలకొండపల్లి, డిసెంబర్ 21 మహా:** ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 25వ తేదీన ప్రపంచమంతా నిర్వహించుకునే క్రిస్టమస్ కు సాదృశ్యంగా ముందు రోజులలో నిర్వహించుకునే సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. శు క్రవారం రాత్రి మండలంలోని భైరవునిపల్లి గ్రామంలో మల్లెబోయిన ఉపేందర్ గృహం వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రదర్ యం.పాల్ బసవయ్య క్రిస్తు జననం గురించి వాక్య సందేశమిచ్చారు.అనంతరం ఏసు క్రీస్తు జననాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి చిన్నలు, పెద్దలు క్యాండిల్స్ వెలిగించి క్రీస్తు జననాన్ని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బ్రదర్ టి.శాలేంరాజు, బ్రదర్.డేవిడ్ రాజు, క్రిష్ణ,వర ప్రసాద్, మార్క్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆహారోత్సవం వేడుకలు

నేలకొండపల్లి, డిసెంబర్ 21 మహా: ప్రభుత్వ పాఠశాలలో శనివారం నిర్వహించిన ఆహారోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలలో కార్యక్రమంను నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఇళ్ల వద్ద నుంచి వివిధ వంటకాలు వండి తీసుకొచ్చారు. పాఠశాలలో ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు అంతా కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.




# సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన ర్యాలీ

**ఖమ్మం సిటి , డిసెంబరు 21, మహా.:** ఎన్నికల హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు నిరసన ర్యాలీ చేపట్టారు. భక్త రామదాసు కళాక్షేత్రం నుండి జడ్పీ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం చేపట్టి, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఝాన్సీ సౌజన్య హామీల అమలుకు సీఎం రేవంత్ రెడ్డి ను ఆక్షేపిస్తూ తమ సమస్యలు పరిష్కరించాలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన రెగ్యులరైజేషన్ హామీలు అమలు చేయాలని టీ కప్పులు చేతుల పట్టుకొని నినాదాలు చేశారు. సమ్మె కారణంగా ఇద్దరు ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ర్యాలీలో టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్, కిషన్ నాయక్ పాల్గొని మద్దతు తెలిపారు. సంఘం ప్రధాన కార్యదర్శి వీరాస్వామి, అనిల్, సాంబశివరావు, ఇస్మాయిల్, విజయ నిర్మల, విజయ లక్ష్మి, రాణి, కృష్ణ ప్రసాద్, సురేష్, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఇన్స్పైర్ 2024 శాస్త్ర ప్రదర్శన

**ఖమ్మం సిటి, డిసెంబర్ 21:మహా:** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం నిర్వహించిన ఇన్స్పైర్ 2024 విద్యార్థుల సృజనాత్మకతకు దర్పణమైంది. అణువుల నుంచి అంతరిక్షం వరకు విస్తరించిన 200కి పైగా ఎగ్జిబిట్స్ ద్వారా చిన్నారులు తమ ప్రతిభను చాటిచెప్పారు. ఆహార భద్రత, పర్యావరణ పరిరక్షణ, సౌర శక్తి, వాతావరణ మార్పులు, దేవాలయ నిర్మాణ శైలి, అంతరిక్ష ప్రయాణం, మానవ శరీర వ్యవస్థ, వ్యవసాయం వంటి విభిన్న రంగాల్లో విద్యార్థులు రూపొందించిన నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఎం %డ% హెచ్ఓ కళావతి బాయి విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. విద్యార్థులు ఈ ఎక్స్పోలో రూపొందించిన మోడల్స్ సైన్సు పట్ల వారి అవగాహనను, ఆలోచనా శక్తిని ప్రతిబింబించాయన్నారు. చిన్నతనంలోనే శాస్త్రీయ ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంపొందించడంలో ఇలాంటి ప్రదర్శనలు కీలకంగా ఉంటాయని తెలిపారు.



# అద్దంకి వెంకులు జ్ఞాపకార్థంగా వాటర్ ట్యాంక్



**తల్లాడ డిసెంబర్ 21 (మహా న్యూస్) :** మల్లవరం గ్రామంలో కొద్దిరోజుల క్రితం అద్దంకి వెంకులు మరణించడం జరిగినది. ఆయన జ్ఞాపకార్థంగా సొంత గ్రామంలో పదిమందికి ఉపయోగపడే విధంగా వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారి కుమారులు నరసింహారావు మాట్లాడుతూ. మా నాన్న బ్రతికున్నంత కాలం అందరూ బాగుండాలి అందరూ మంచిగా ఉండాలని కోరుకునే వ్యక్తి అందుకోసం పదిమందికి ఉపయోగపడే విధంగా మాకు ఉన్నదాంట్లో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టడం జరిగింది ఇది గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని మా ఉద్దేశం. అని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో పాస్టర్ సాల్మన్, మేడి కృపా పాల్, గ్రామ పెద్దలు, బంధు వర్గం పాల్గొన్నారు.